జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 20,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ వేడుక

– ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మార్చి 20 (ప్రజాజ్యోతి):** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఇఫ్తార్ వేడుకను నిర్వహించారు. ఈ వేడుక కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా..

వివరాలు 2లో..

# బల్దియా బడ్జెట్‌ను ఆమోదించిన కౌన్సిల్

## -2025-26 సం.రానికి రూ.1071.48 కోట్ల అంచనాలతో ఆమోదం



**వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి):** వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ. 1071 కోట్ల 48 లక్షలఅంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది.



ముందుగా మాజీ కౌన్సిలర్ ఏకుల కోర్నేల్ మరణం పట్ల కౌన్సిల్ 2 నిమిషాల మౌనం పాటించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. రూ. 1071 కోట్ల 48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. ఇందులో రూ. 337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ. 728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డీపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సర్వతోముఖాభీ వృద్ధియే ధ్యేయంగా2025- 26 సంవత్సరపుబల్దియా మహా బడ్జెట్ ను 1071.48 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో టెక్స్ టైల్ పార్క్, మామునూర్ విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగాముందుకెళ్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మంజూరైన బడ్జెట్ ను పూర్తిగా వినియోగించికొని గ్రేటర్ వరంగల్ లోని అన్ని డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

వివరాలు 2లో..

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో భాగంగా ఎన్‌పిటిల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించండి..

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ



**వరంగల్ బ్యూరో, మార్చి 20 (ప్రజాజ్యోతి):** అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ లో భాగంగా ఎస్ టి పి ల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం జి డబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ పురోగతి, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా, భద్రకాళి చెరువు పూడితికతీత తదితర అంశాలపై అధికారులతో మంత్రి శ్రీమతి కొండ సురేఖ సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరంగల్ నగర ప్రజల చిరకాల వాంఛ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యటన సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ గత నవంబర్ మాసంలో 4,500 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. త్వరితగతిన డి పి ఆర్ సర్వే, డిజైనింగ్ తదితర అనుమతులు పనులను పూర్తి చేసి పనులను ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. జిడబ్ల్యూఎంసీ లోని 66 డివిజన్లో 11 జోన్లుగా విభజించి సీవీరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు గాను 9 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సర్వే పూర్తి చేశామని, మిగిలిన నాలుగు ప్రాంతాల్లో భూమి కేటాయించిన వెంటనే సర్వే పూర్తి చేసి డి పి ఆర్ సమర్పిస్తామని కన్సల్టెన్సీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బిల్డ్ కాన్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎస్ టి పి లో ఏర్పాటు తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సర్వే వేగవంతంగా కొనసాగుతుందని, పరుమార్లు సమీక్షలు, స్థాయిలో పరిశీలనలు కూడా చేయడం జరిగిందని, 9 జోన్లలో సర్వే పూర్తయి డిపిఆర్ లు సిద్ధం చేసారని, మిగిలిన నాలుగు జోన్లలో ఎస్ టి పి ల సర్వే కొరకురెవెన్యూ అధికారుల సహకారంతో భూమిని..

- సమ్మర్ లో నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.....
- వేసవిలోగా భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలి.....
- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలిసి సమీక్షించిన మంత్రి
- పి పి టి ద్వారా యు జి డి పురోగతిని వివరించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు......

వివరాలు 2లో..

## టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ వేడుక

**జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఇఫ్తార్ వేడుకను నిర్వహించారు. ఈ వేడుక కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులో రంజాన్, ఉగాది పండగలు ఒకే రోజు వ్యవధిలో ఉన్నందున ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లోనే కాకుండా గవర్నర్, సీఎం పర్యటన కార్యక్రమాలను కూడా విజయవంతంగా పూర్తిచేయడంలో అన్ని శాఖల అధికారులు ఎంతగానో కృషి చేశారన్నారు. ఇటువంటి వేడుకల వల్ల అధికారుల మధ్య స్నేహపూర్వక సత్సంబంధాలు నెలకొంటాయాని తెలిపారు. అదే విధంగా కుటుంబ సభ్యులుగా మెలగడానికి ఇలాంటి వేడుకలు గొప్ప అవకాశమని వెల్లడించారు. ఈ సందర్భంగా మత పెద్ద అబ్దుల్ హఫీజ్, కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, టీఎన్జీఓస్ అధ్యక్షుడు ఖాజా, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.



**రాయపర్తి ,మార్చి 20, ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురు వారం రాయపర్తి మండలం జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ రవి నాయనమ్మ బానోత్ బీక్కిఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళు లర్పించి,అంతిమయాత్రలో పాల్గొనీ పాడే మోసి ప్రగాఢ సానుభూతి తెలీయజేసిన రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఆయన వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మ య్య మండల నాయకులు వెంకన్న,తాండాల యాకయ్య,భూక్యా రామాదాసు,భాధవత్ సోమన్న,లక్ష్మాణ్,సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డమీధీ శ్రీకాంత్,భాధవత్ లక్ పతి,గుగులోత్ రమేష్,లక్ష్మాణ్,గుగులోత్ శెంఖర్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య



**పాలకుర్తి, మార్చి 20( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎస్ సి కి చెందిన గాడపాక సోమయ్య తండ్రి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జానహిత కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎదవెల్లి సోమల్లయ్య మృతిని కుటుంబసభ్యు లకు 10 వేలు ఆర్థిక అందజేశారు. అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాడ్ల ఝాన్సీ రెడ్డి గురువారం పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉట్టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు సునీత , సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె యాకయ్య, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, బురుక కుమార్, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, పసులాది ఐలయ్య, పసులాది ప్రశాంత్, గాదెపాక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి



**కొడకండ్ల / జనగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గిర్నితండ గ్రామంలో ఇటీవల ధరావత్ లక్ష్మీ, బిచ్చ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం కల్పించారు. లక్ష్మక్కపల్లి గ్రామంలో ఇటీవల చుక్క కృష్ణయ్య మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలబడటం తమ బాధ్యత అని, ఇలాంటి కష్టకాలంలో సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు.

# బల్దియా బడ్జెట్ ను ఆమోదించిన కౌన్సిల్

ముఖ్యమంత్రి ఆలోచన మేరకు వరంగల్ నగర అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. నగరంలోని ఖాళీ స్థలాలకు పన్ను విధించి,అక్రమ కట్టడాలు జరగకుండా అనుమతి పొంది ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటేబల్దియా ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి వ్యాపారం చేసుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి మరియు మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రివర్యులు కొండా సురేఖ, ఎం పి, ఎం ఎల్ సి లు ఎంఎల్ఏలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని, అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ నగరఅభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత నాల్గవ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2025-26 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేయడం జరిగింది. బల్దియా బడ్జెట్ లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు జరిగింది. ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోవరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతోందని అన్నారు. బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు సిబ్బంది జీత భత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుధ్య నిర్వహణకు, 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని అన్నారు. విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 24 కోట్ల 77 లక్షలు , అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 39 కోట్ల 15 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న 187 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేయడం వల్ల ఈ సంవత్సరం బడ్జెట్ పెంచడంలో అన్నారు. పారిశుధ్య కార్మికులకు ,ఎలక్ట్రికల్ వర్కర్స్ లకు జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాస్ లో అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించుటకు తోడ్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ కుల గణన చేసి అసెంబ్లీలో ఆమోదించినందుకు కౌన్సిల్ పక్షాన మేయర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు, పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలలో అభివృద్ధి జరిగేలా నిధులు కేటాయించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వరంగల్ మహానగరం రూపురేఖలు మారే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. అభివృద్ధి లో కార్పొరేషన్కు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. బల్దియాలో అభివృద్ధి జరగాలంటే వివిధ పన్నుల సెకరణ ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో భాగం గా ఎస్ టి పి ల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించండి



భూమిని కేటాయించి సర్వే పూర్తి చేయిస్తామని అశ్విని తానాజీ వాఖడే అన్నారు. యు ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ తో చర్చించి జి డి ల డిజైన్ కూడా ఫైనలైజ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. వరంగల్ మహానగరంలోని 2025 జనాభా ధమాంష ప్రకారం ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా పై మంత్రి సమీక్షిస్తూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగర ప్రజలకు ప్రతిరోజు నీరందేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంకర్లకు అదనంగా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. చేతి పంపులు, బోర్ వెల్స్, రిపేర్లు ఫ్లషింగ్లు చేయాలని మంత్రి సూచించారు శానిటేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి కోరారు. ఏదైనా కారణం వల్ల మంచినీటి సరఫరా జరగకుంటే వెంటనే ఆ ప్రాంత ప్రజలకు తెలియజేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మహానగరం వ్యాప్తంగా ప్రతిరోజు 205 ఎమ్మెల్యే ఎల్ డి నీటి సరఫరా ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ద్వారా నగరంలోని నగ నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్, అన్నువల్ మెయిన్టెనెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజ్ లు, అరికట్టడంతో పాటు సక్రమంగా నీరు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలోని 85% ప్రాంతాలకు ప్రతిరోజు, 15% ప్రాంతాలకు దినం తప్పి దినం మంచినీరు అందిస్తున్నామన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారిని మండల ప్రత్యేక అధికారిగా నియమించి వరంగల్ , హన్మకొండ నగరాల తో పాటుగా జిల్లాలవ్యాప్తంగా మంచినీటి ఎద్దడి జరగకుండా అధికారులతో న సమీక్షించి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ వరంగల్ మహానగరంలోని విలీన గ్రామాలలోని పలు డివిజన్లో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫిర్యాదులు ప్రజలనుంది అందుతున్నాయని వాటికి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ క్రమం తప్పకుండా మంచినీరు అందెలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు పూడికతీత పురోగతిని మంత్రి శ్రీమతి కొండ సురేఖ సమీక్షించారు. పూడికతీత పనులలో వేగం పెంచి వర్షాకాలం ప్రారంభం కాకముందు లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువులో 5 బ్లాక్లుగా విభజించి మూడు బ్లాకులలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, రెండు బ్లాక్లలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి బల్దియా, ఇంజనీరింగ్, కూడా, ఇరిగేషన్ రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైస్కూల్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ..

**- ఆలయ ప్రధాన అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి..**

**ఎల్కతుర్తి మార్చి 20 (ప్రజా జ్యోతి) :**ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలో సైనికుడికి గన్ విద్యార్థికి పెన్ అనే నినాదంలో భాగంగా హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులను శ్రీ పశుపతినాథ్ దేవాలయ అర్చకులు ధూపదీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి మరియు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి పంపిణీ చేశారు. అనంతరం సిద్ధాంతి మాట్లాడుతూ. హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఎనిమిది మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వచనము చేసి తీర్థ ప్రసాదాలు అందించామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



హై స్కూల్ టీచర్స్ కళ్యాణి, పద్మలత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఊరు మధ్యలో చెత్త ట్రాక్టర్..

**-దుర్వాసనతో గ్రామస్తుల అవస్తలు**



**మరిపెడ,మార్చి, 20(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్నిధర్మారం గ్రామంలో చెత్తతో నిండిన జీపీట్రాక్టర్ కదలడం లేదు. గృహాల మధ్య ఉంచిన చెత్త ట్రాక్టర్ ద్వారా దుర్వాసన వెదజల్లడంతో గ్రామస్తులు పడరాని అవస్తలు పడుతున్నారు. ఇటీవల గ్రామంలో ఓ వివాహం జరిగింది. ఈ క్రమంలో వివాహంలో వెలుబడిన తడి,పొడి చెత్తను జీపీ ట్రాక్టర్ టక్కులో వేసి నింపారు. పది రోజులైన చెత్త ట్రాక్టర్ అక్కడి నుంచి కదలకపోవడంతో సంబంధిత కార్యదర్శి వెంకన్నకు గ్రామస్తులు విన్నవించారు. దానికి కార్యదర్శి బదులిస్తూ ట్రాక్టర్లో డీజిల్ లేదని. జీపీలో ఒక్క రూపాయి కూడా నిధులు లేవని, తాను ఏమి చేయలేనని తేల్చి చెప్పినట్లుగా గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారులైన స్పందించి దుర్వాసన వస్తున్న చెత్త ట్రాక్టర్ ను తొలగించేల చర్యలు తీసుకోవాలని బాల్నిధర్మారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని

**-మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం**

**-సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్**



**నర్సంపేటమార్చి, 20(ప్రజాజ్యోతి):**
నర్సంపేట మున్సిపాలిటీ సానిటరీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు వేసవి కాలం కాబట్టి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన కార్మికులు ఎండ దెబ్బకి గురవుతున్న పరిస్థితి ఉందన్నారు, 40 డిగ్రీల ఎండ తీవ్రత వల్ల కండ్లు తిరుగుతూ కిందపడిపోతున్నారని ఇప్పటికే ఇద్దరు కార్మికులకు ఎండ దెబ్బ కొట్టడం వలన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అన్నారు, ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఒక్కపూట పనిని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో చిలపాక యశోద,హన్మకొండ మరియా, ఉమా ఉపేంద్ర,ఎల్లమ్మ, ఎలీషా పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పై సీపీఎం సర్వే



**నర్సంపేట/మార్చి, 20(ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై 3వరోజుసర్వే నిర్వహించడం జరిగింది సర్వే కార్యక్రమంలో అనేక సమస్యలను ప్రజలు సీపీఎం పార్టీ నాయకుల దృష్టికి తీసుకరావడం జరిగింది అందులో ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి గ్యారెంటీలో ప్రధానంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికై ప్రభుత్వం ఇస్తానన్న ఐదు లక్షలని వెంటనే మంజూరు చేయాలని నూతన రేషన్ కార్డులు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని పెంచి ఇస్తానన్న పింఛన్లను ప్రభుత్వ అమలు చేయట్లేదని రోడ్లు డ్రైనేజీ, సమస్యల గురించి వివరించడం జరిగింది. పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, దార మహేందర్, ఐటీపాముల వెంకన్న, ఉదయగిరి సరిత, కానుగంటి మల్లేష్, పస్తం ఎల్లయ్య అలవాలా బాబు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి కదిలిన ఇరిగేషన్ అధికారులు

**-చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మాణానికి నోటీసులు..**

**-బఫర్ జోన్లో 30 మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు**

**-వర్ధన్నపేట డివిజనల్ డీఈఈ ఎన్ రాజు**

**పర్వతగిరి,మార్చి, 20(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా చెరువు ఎఫ్.టి.ఎల్ భూమిగా పరిగణించే స్థలంలో ఇదే (అన్నారం షరీఫ్) గ్రామానికి చెందిన గొడుగు బిక్షపతి నిర్మాణమును చేపట్టియుంటిరని నిర్ధారించిన పిమ్మట తెలియజేయు విషయములు ఏమనగా గతంలో మేము నీటి పారుదల శాఖ, వర్ధన్నపేట సబ్ డివిజన్ అధికారులము, పర్వతగిరి తహశీల్దార్ సమక్షంలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి జిల్లా కలెక్టర్, వరంగర్ ఆదేశాల మేరకు సదరు 'భూమి ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదా,? లేదా? అను విషయ నిరాకరణకు వివరాలు అందుబాటులో లేని కారణముగా సర్వే చేపట్టవలసి యున్నదని, జిల్లా కలెక్టర్కి విన్నపము సమర్పించితిమని వర్ధన్నపేట డివిజనల్ డీఈఈ ఎన్.రాజు తెలిపారు. ఆ కార్యక్రమం పూర్తి కాకుండానే, ఎస్.టి.ఎల్ పరిధి నిర్ధారణ జరగక ముందే, గొడుగు బిక్షపతి తమదని భావిస్తున్న భూమిలో నిర్మాణం చేపట్టి



నారు. ఒకవేళ ఎఫ్.టి.ఎల్ పరిధిలో భూమి ఉన్ననూ బఫర్ జోన్ 30 మీటర్ల వరకు కూడ ఇరిగేషన్ ఆక్ట్ 1995 ప్రకారం ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, గొడుగు భక్షపతి కి నోటీస్ ద్వారా వర్ధన్నపేట డివిజనల్ డీఈఈ ఎన్.రాజు, ఏఈఈ వై.ప్రశాంత్ తెలియజేసినట్లు తెలిపారు. ఈ నోటిసు చూపిన (అందిన) వెంటనే ఈ అక్రమ నిర్మాణణ మును ఇకముందు కొనసాగించకూడదని, ఇప్పటివ రకు నిర్మించినదానిని తొలగించవలసిందిగా కోరారు.

**గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ..**

స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ



కోరగా అన్నారం షరీఫ్ దర్గా చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మించే నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఆ నిర్మాణము చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో చేపడుతున్నారని తెలుసుకొని గొడుగు బిక్షపతికి నోటీసులు కూడా ఇచ్చామని, అలాగే మండల తాసిల్దార్ దృష్టికి కూడా తీసుకెళామని, తాసిల్దార్ ద్వారా ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## కామ్రేడ్ రామన్న జ్ఞాపకార్థానికి మండల కేంద్రంలో చలివేంద్రం




**కొత్తగూడ మార్చి, 20(ప్రజాజ్యోతి):**
కొత్తగూడలో.. కామ్రేడ్ కుంజ రామన్న జ్ఞాపకార్థం కోసం వారి కొడుకు కోడలు కుంజా కుసుమంజలిం సూర్య ప్రతి సంవత్సరం కొత్తగూడ మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ సంవత్సరం కూడా మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ సీతక్కవచ్చి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గ నాయకులు కుంజ కుసుమాంజలి సూర్యను వారు అభినందించారు. అనంతరం మండలకేంద్రంలోని రైతువేదికలో ఒక కోటి ఎనమిది లక్షల కల్యాణలక్ష్మి, షాదిముబారక్ 108 చెక్కులను కొత్తగూడ, గంగారం లబ్దిదారులకు సీతక్క అందజేశారు. మరియు గాంధీనగర్ గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించమని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వైద్య సారయ్య ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్ మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి జిల్లా నాయకులు లావణ్య వెంకన్న నోముల ప్రశాంత్ వల్లపు రంజిత్, మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, బీసీ మండల నాయకులు గుంటుక శ్రీను మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష సెంటర్ల సందర్శన



**చెన్నారావుపేట. మార్చి, 20(ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండలం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మండల అధికారులు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. రేపటి నుండి ఏప్రిల్ 3 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి అని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9. 30. నిమిషాల నుండి మధ్యాహ్నం 12. 30. నిమిషాల వరకు వుండును. పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రం నకు ఉదయం 9 గంటల వరకు ఉండాలని అధికార్లు తెలిపారు. మండలం లోని హైస్కూల్ చెన్నారావుపేట మరియు అమీనాబాద్ లోని మోడల్ పాఠశాల యందు పరీక్ష కేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగింది అని మండల విద్యా శాఖా అధికారిని బైరి సరళ తెలిపారు. చెన్నారావుపేట హైస్కూల్ యందు 174 మంది అందులో బాలురు 83,బాలికలు 91విద్యార్థులు మరియుమోడల్ స్కూల్ యందు 258 మంది విద్యార్థులు అందులో 120 బాలురు,138 బాలికలు పరీక్షలకు హాజరుఅవుతున్నారని ఎం.ఈ. ఓ. సరళ గారు తెలిపారు. ఈ రెండు సెంటర్ల యందు విద్యార్థులకు త్రాగునీటి వసతి,టాయిలెట్స్, కరెంట్,ఫ్యాన్స్, డెస్కులు, వైద్య సౌకర్యం అన్నీ వసతులు కల్పించడం జరిగిందని చీఫ్ సూపరెడ్డెంట్ లు పాపమ్మ,వెంకటరామం తెలిపారు. ఈ పరీక్షలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్. ఐ. రాజేష్ రెడ్డి తెలిపారు. పరీక్ష సెంటర్ దగ్గరలోని మీసేవ కేంద్రాలు,జిరాక్స్ సెంటర్ లు పరీక్షసమయం లో నడుపకూడదు అని వారికి హెచ్చరించడం జరిగింది అని ఎస్ఐ.రాజేష్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్లు పాపమ్మ, వెంకటరామం,డిపార్టుమెంటు ఆఫీసర్లు వెంకట రామ్ నర్సయ్య,రామ చంద్రు మరియు ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయులు కిషోర్ ,రవి, యాకయ్య,పోలీసు సిబ్బంది,ఆఫీసు సిబ్బంది , సీఆర్పి లు పాల్గొన్నారు.

## ఏడు నెలల జీతం చెల్లించండి.. సారు

**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**



**మరిపెడ ,మార్చి, 20 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం సీపర్లకు గత ఏడు నెలల నుండి జీతాలు లేవని వెంటనే మా జీతాలను చెల్లించాలని వారు మరిపెడ మున్సిపల్ కమిషనర్ నుకలిసివేడుకున్నారు. బుధవారం మరిపెడ పురపాలక సంఘం కార్యాలయం లో ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. మున్సిపాలి టీ పరిధిలోని వివిధ పాఠశాలలో స్కానింజర్లు జినక అనిత,భాష్పంగు లచ్చమ్మ ,గూడెల్లి మంగమ్మ, తదితరులు మాట్లాడుతూ.. మరి పెడ మున్సిపాలిటీ తీర్మానం ఆమోదం మేరకు జనవరి మే, వరకు పనిచేసినట్లు తెలిపారు .మాకు మరిపెడ మున్సిపాలిటీ నుండి జీతాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో మాకు ఎన్నికల డ్యూటీ లు వేసి వెట్టి చాకిరి చేయించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సి పాలిటీ పరిధిలో ఏడుగురికి మనిషికొక్కంటికి ?5000 చొప్పున సుమారు ఒక్కొక్కరికి రూ:25వేల రూపాయలు వేతనం రావాలని వారు తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించగా మరిపెడ మున్సిపల్ కమిషనర్ ను కలవండని ఆదేశించారు. కానీ కమిషనర్ ను కలిసిన ప్రయోజనం లేదని మీకు మేము ఎంపిక చేయలేదని జీతాలు ఎలా ఇస్తామని ఎదురు ప్రశ్నిస్తున్నారని వారు విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని మాకు రావలసిన 7 నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జినక ఎల్లమ్మ,కందుల జయమ్మ,కొమ్ము మంగమ్మ,ఆమ్మి, పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం



**వాజేడు, మార్చి, 20(ప్రజాజ్యోతి):** జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు మార్చి 21 శుక్రవారం నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలను నిర్వహించనుండడంతో ఆ పరీక్షా కేంద్రాన్ని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు గురువారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వరరావు మాటాడుతూ పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని సౌకర్యా లు కల్పించి పరీక్షలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరెంటెంట్ సపక నాగరాజు, డిఓ సుజాత ఆధ్వర్యంలో ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించ వలసిన నియమాల గురించి వివరిం చారు. మండల కేంద్రంలోని ఈ పరీక్షా కేంద్రంలో 123 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయ నున్నారని తెలిపారు. పాఠశాలలోని ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు నడుస్తు న్నాయ లేదా అని పరిశీలించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సందర్భం గా విద్యార్థులకు పరీక్ష సమయంలో త్రాగటానికి చల్లని మినరల్ వాటర్ ఏర్పాటు చేస్తున్నామని, కట్టుదిట్టంగా పరీక్షల్ని నిర్వహించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పది పరీక్షలకు సర్వం సిద్ధమని తెలిపారు. అలాగే భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పేపర్లను ఈ ఏడాది వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తున్నారని, ఈ రెండు పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహి స్తారని, విద్యార్థులు ఓఎంఆర్ పత్రంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను పరిశీలించాలని, సరిగ్గా లేకపో తే ఇన్విజిలేటర్ కు తెలియజేయాలని కోరారు. ఇన్విజిలేటర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పెట్రోల్ బాటిళ్ళతో వాటర్ ట్యాంక్ ఎక్కి దళితుల నిరసన

**సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఆందోళన**
**ఘటన స్థలానికి చేరుకొని నిరసన విరమించిన ఆర్డీఓ ఉమారాణి**
**నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆర్డీఓ ఆదేశాలు జారీ**



**నర్సంపేట,మార్చి, 20(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని ఒక ప్రభుత్వ ఉద్యోగి అక్రమంగా భూమిని ఆక్రమించి భవన నిర్మాణం చేపడుతున్నారని అందుకు నిరసనగా నర్సంపేట పట్టణ భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో దళితులు నర్సంపేట పట్టణంలో బొంద బడి వద్దగల వాటర్ ట్యాంకును పెట్రోల్ బాటిళ్ళతో ఎక్కారు. వెంటనే అక్రమ గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని దళిత సంఘాలు స్పష్టం చేశాయి. ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలిపిన వారిలో మంద ప్రకాష్, వేల్పుగొండ రాజు,గొర్రె శాంతి, బాబు,పసునూరి యశోద,కంచర్ల మంగమ్మ, బొచ్చు వరమ్మలు పెట్రోల్ బాటిళ్లతో ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏసిపి కిరణ్ కుమార్, ఎంఆర్ఓ రాజేష్ తదితర అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దళిత సంఘాల నాయకులతో మాట్లాడారు. సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు వేస్తామని ఈ సందర్భంగా ఆర్డీవో హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపణలతో పరిశీలించిన ఆర్డిఓ పనులను నిలుపుదల చేశారు. పూర్తిస్థాయి నివేదికలు వచ్చేవరకు ఇలాంటి పనులు చేపట్ట కూడదని సంబంధిత యాజమానికి ఆదేశించారు. తను చేస్తున్న నిర్మాణ పనుల భూమివీరాల డాక్యుమెంట్లను వెంటనే అందించాలని నిర్మాణదారునికి ఆర్డిఓ సూచించారు. సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమి, అసైన్ భూములను గుర్తించి వాటిని రక్షించే బాధ్యత తీసుకుంటామని ఆర్డిఓ ఉమారాణి దళితులకు హామీ ఇచ్చారు. అనంతరం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న దళితులను నిరసన విరమించి ట్యాంకుపై నుండి కిందదింపారు. అనంతరం నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్డిఓ పిల్లర్స్ సలాకులను ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా దళిత భూ పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిని ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ వారికి అండగా ఉంటూ దళితులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ దారులకు అండగా స్థానిక ఒక ఎస్సై ఉంటూ దళితులను బెదిరిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా సర్వేనెంబర్ 121 ప్రభు త్వ భూమి పట్ల హామీ ఇచ్చిన ఆర్డిఓ అందు కట్టుబడి ఉండాలని దళితులు కోరారు. ఈ కార్యక్రమంలో మంద ప్రభాకర్, కొమ్ముల నవీన్,గనిపాక శివ, బోడ సంజీవ, మంద సుధాకర్, గణిపాక ప్రశాంత్, మంద ప్రసాద్, ఇమ్మడి లొల్లి సురేష్, హనుమకొండ శ్రీధర్,పంజాల రమేష్ పాల్గొన్నారు.

## చేనేత కళాకారులు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డ్ కు దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి, 20 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 ఆగస్టు, 07 జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని జనగామ జిల్లాకు చెందిన చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డ్ కై ఔత్సాహికుల నుండి దరఖాస్తు కోరుతున్నందున చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి తెలిపారు. చేనేత డిజైనర్ల లో వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఈ అవార్డ్ ఇవ్వడం జరుగుతుందని, అవార్డ్ గ్రహీతలకు 25 వేలు నగదు, చేనేత శాలువా, మెమెంటో తో పాటు మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించటం జరుగుతుందన్నారు. చేనేత కళాకారులు డిసెంబర్, 2024 నాటికి 30 సంవత్సరములు కలిగి చేనేత వృత్తిలో 10 సంవత్సరంల కన్నా తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైనర్లు 2024, డిసెంబర్ నాటికి 25 సంవత్స రంల వయసు కలిగి, చేనేత డిజైన్స్ రంగంలో 5 సంవత్సరము లకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు. పై అర్హతలు కలిగిన చేనేత కళాకారులు పూర్తి చేసిన దరఖాస్తులను ఏప్రిల్ 15వ తేదీలోగా చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో అందచేయా లని, ఇతర వివరములకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# రక్తహీనతను తగ్గించడమే లక్ష్యం



**వాజేడు, మార్చి, 20(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ ఎనీమియా ముక్తి భారత్(ఏఎంబి), భారతదేశంలో రక్తహీన తను తగ్గించడమే లక్ష్యంతో ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ పాఠశాలల పిల్లలకు రక్తహీనత కలగకుండా ఐరన్, పొలిక్ యాసిడ్ మందులను మింగించారు. ప్రతి గురువారం వీక్లీ ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లమెంటేషన్( డబ్ల్యూఐ ఎఫ్ఎస్), నేషనల్ ఐరన్ ప్లస్ ఇన్సియేషన్(ఎన్ఐపిఐ) కార్యక్రమాలలో భాగంగా 6నెలల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సిరప్ రూపంలో వారానికి రెండుసార్లు, అలాగే 5 సంవత్సరాల నుండి తొమ్మిది సంవత్సరాల వరకు గులాబిరంగు ఐరన్ మందును మాత్రల రూపంలో వారానికి ఒకసారి, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్నవారికి వారానికి ఒకసారి నీలంరంగు మాత్రలు మింగించి రక్తహీనత లేకుండా నిర్మూలించే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆరోగ్య ఉపకేంద్రం ఏఎన్ఎం శ్రీదేవి, శారద, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రామదాసు భక్త మండలి వారికీ గోటి తలంబ్రాలు బియ్యం అందజేసిన

**-కుందూరుపల్లి తోకల కవితబాపిరెడ్డి**



**గణపురంమార్చి, 20(ప్రజాజ్యోతి):** గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో రామదాసు భక్తమండలి భద్రాచలం రాములవారికి కోటి కోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం అందిస్తున్నరు దానిలో భాగంగా కుందూరు పల్లి రామభక్తులు తోకల కవిత బాపిరెడ్డి పుణ్య దంపతులు కోటి గోటి తలంబ్రాల దీక్షలో భాగంగా శ్రీ రామదాసు భక్తి మండలి వారికి భద్రాచల సీతారాముల కళ్యాణార్థమై గోటితో ఒలిచిన తలంబ్రాలను శ్రీరామదాసు తిరుపతికి అందించారు అలాగే శ్రీ భద్రాచల ఆలయంలో జరిగే నిత్యాన్నదానం కొరకు చెల్పూరు శ్రీరామదాసు భక్తి మండలి వారి ఆధ్వర్యంలో బియ్యం సేకరణ చేస్తున్న విషయం భక్తులకు విధితమే ఆ రామయ్య కార్యక్రమం ఏదైనా మేము సైతం అంటూ ముందు ఉండే శ్రీ బాపి రెడ్డి పుణ్య దంపతులు శ్రీ భద్రాచల క్షేత్రంలో జరిగే అన్నదానం కొరకు 25 కేజీల బియ్యాన్ని అందించారు ఈ మహా యజ్ఞంలో భాగమై తమ వంతుగా సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నరు. అలాగే ఆ రామయ్య కార్యం ఏదైనా ఎండైనా వానైనా చలైనా లెక్కచేయకుండా శ్రీరామదాసు భక్త మండలి వారి టీం సభ్యులులి ప్రతి పనిలో ముందుంటూ ప్రస్తుతం బియ్యం సేకరణ చేస్తూ రామయ్య సేవలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**గణపురం మార్చి, 20(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు జన్న మొగిలి మాతృమూర్తి దుర్గమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిధర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య నాయకులతో కలిసి మృతురాలికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చదువు రామచంద్ర రెడ్డి , కన్నం యుగదీశ్వర్ , రాష్ట్ర నాయకులు బట్టు రవి , మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు భాస్కర్ రావు ,రామచంద్ర రావు ,సోమా దామోదర్, దుప్పటి భద్రయ్య, మంద మహేష్, దుగ్గిశెట్టి పున్నం చందర్, రావు భూక్యా హరిలాల్, మాదాసు మొగిలి, పెండ్యాల శ్రీకాంత్ వేణు రావు రాజు శివరాత్రి వేణు, రాకేష్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణనికి భక్తులు ఉత్సాహంగా అందిస్తున్నవిరాళాలు



**గణపురంమార్చి, 20(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ ఆరో తారీకు ఆదివారం జరగబోవున్న సీతారాముల కళ్యాణం మహోత్సవానికి గణపురం గ్రామస్తులు శ్రీరామ గోపీనాథ్ 30 లీటర్ల వంటనూనెను కృష్ణ సెల్ వరల్డ్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి గోల్డ్ షాప్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని కరెంటు డిపార్ట్మెంట్ రఘుపతి గారు 25 కేజీల బియ్యాన్ని శ్రీ లక్ష్మీ ఏజెన్సీ సతీష్ రెడ్డి గారు 50 కేజీల బియ్యాన్ని రంగు ముక్తేశ్వర్ 25 కేజీల బియ్యాన్ని రంగు జగదీశ్వర్ 15 లీటర్ల వంట నూనెను కొత్తపల్లి గ్రామస్తులు మామిళ్ళ మల్లేష్ వార్డ్ నెంబర్ 25 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కు అందజేయడం జరిగింది అదేవిధంగా కళ్యాణ మహోత్సవం రోజున భక్తులకి బండి సాంబయ్య లక్ష్మి దంపతులు మజ్జిగ ప్యాకెట్లను వితరణ చేయడం జరుగుతుంది అదేవిధంగా ఆలయ కమిటీ అధ్యక్షుల మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం కొండూరు,కోలన్ పల్లి గ్రామలలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండూరు గ్రామంలో ఇటీవల మరణించిన గిరి కత్తుల లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి ఏస్. అర్. అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు అయిన పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,బి. ఆర్. ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య, తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి, యోగానందు, వెంకన్న, సోమయ్య, పాల్గొన్నారు. 1

## దశ దిన కర్మకు హాజరు అయిన నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్‌నాయక్



**మరిపెడ,మార్చి, 20(ప్రజాజ్యోతి):**
బహుజన సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ అనెపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ యలమంచిలి తండా లో ఇటీవల స్వర్గస్థులు అయిన బాణోత్ లాలమ్మ గారి దశ దిన కర్మ కు హాజరు అయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి మరియు సప్త భవాని మాతల మనో ధైర్యం ప్రసాదించాలి అని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ భద్రు నాయక్, వీరన్న నాయక్, శ్రీను నాయక్ అమ్మ అయిన లాల్లమ్మ తొలిదశ అనేపురం రెవెన్యూ గ్రామ నాయకులు బాణోత్ భావ్ సింగ్ సతీమణి ఈ కార్య క్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, బహుజన సమాజ్ పార్టీ మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ నాయక్,తండా నాయకులు భీమా నాయక్,సిరి నాయక్ ,లాలు నాయక్,కీరు నాయక్,చందు నాయక్, రామ నాయక్ పాల్గొన్నారు.

## పేదలకు సేవలు అందిస్తున్నవసంత చారిటబుల్ట్రస్ట్

**-మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత**

**భీమదేవరపల్లి, మార్చి, 20(ప్రజాజ్యోతి):**



, మండలం లోని కొప్పూర్ గ్రామంలో గంగిరెద్దుల కాలనీకి చెందిన గంట రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు మృతుడి కుటుంబం ఆర్థిక పరిస్థితి స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం మృతుడి కుటుంబానికి అందజేశారు, మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జక్కుల అనిల్ యాదవ్ ,వల్లపు మహేందర్ ,చిట్కూరి అనిల్, తాళ్ల ప్రవీణ్ ,సీనియర్ నాయకులు గద్ద ఐలయ్య, కోహెడ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు .

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**-మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక.**



**మంగపేట మార్చి, 20(ప్రజాజ్యోతి):** మండలంలో శుక్రవారం నుంచి జరుగనన్న పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా మండల విద్యాశాఖ పటిష్ట ఏర్పాట్లు చేసిందని మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు-3, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలు-6, ఒకటి కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య 380మంది విద్యార్థులకు గాను మండలలోని రాజుపేట, మంగపేట, కమలాపురం జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించరని, పరీక్ష కేంద్రాల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు సైతం సెల్ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను స్వచ్ఛందంగా మూసివేయాలని, పరీక్ష హాలు నందు త్రాగు నీరు, తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు, పరీక్ష కేంద్రాల వద్ద భారతీయ శిక్షా స్మృతి(బిఎంఎస్-ఎస్)163 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

# "పది"విద్యార్థులు ధైర్యంతో..బాగా రాయండి..!

**-తల్లిదండ్రుల భరోసా..విద్యార్థుల కులాసా**
**-విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**-పదో తరగతి పరీక్షల వేళ అభయం..**
**వ్యక్తిత్వ వికాస నిపుణులు బొజ్జ సురేశ్**



**సంగెం,మార్చి20(ప్రజాజ్యోతి):** ఆకాశంలో అలల మాదిరిగా వెళ్లే పక్షులు అనుకున్న గమ్యం చేరే వరకు పరుగు ఆపనన్నట్లుగా. ..పదో తరగతి విద్యార్థులు సైతం పరీక్షలు ముగిసే వరకు పుస్తకాలతో అలుపెరగని పోరాటం చేస్తుంటారు. పదేళ్లపాటు చదివిన విద్యాభ్యాసంలో పబ్లిక్ పరీక్షలకు హాజరుకావడం వారికి ఇదే మొదటిసారి. ఇందులో సాధించే ఫలితం వారి జీవితంలో మధుర ఘట్టమవుతుంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టా లని విద్యార్థులు..తమ పిల్లలు మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులు ఆరాటపడుతుంటారు. ఈనెల 21 నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులపై తల్లిదండ్రుల బాధ్యతను తెలియజేస్తున్నాం

**అప్పుడు వేలుపట్టి..ఇప్పుడు వెన్నంటి:**

వరంగల్ జిల్లాలో పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను బాల్యంలో తల్లిదండ్రులే బడుల వైపు వేలు పట్టి నడిపించారు. మారాం చేసినా బుజ్జగించి పాఠశాలల్లో చేర్పించారు. ఆనాడు మనసులో పెట్టుకున్న కల పదో తరగతి పరీక్షల ద్వారా కొంత సాకారమవుతుందని ఇప్పుడు భావిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా..విద్యార్థులు సైతం ఉత్తమ మార్కుల కోసం అలు పెరగకుండా శ్రమిస్తున్నారనే విషయాన్ని ప్రస్తుతం తల్లిదండ్రులు గ్రహించాలి. వేరే కేంద్రంలో పరీక్షలు రాయడం కూడా విద్యార్థులకు కొత్తే వారిలో సహజంగానే ఒత్తిడి,ఆందోళన ఉంటుంది..బాలలు పరీక్షలు ప్రశాంతంగా రాసేలా వెన్నంటి నిలవాలి

**విద్యార్థుల పై తల్లిదండ్రులు జాగ్రత్తలు:**

పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతు న్నాయి. తమ పిల్లల భవిష్యత్తు ఈ పరీక్షల పై ఆధా రపడి ఉందని అటు తల్లిదండ్రులు ,గురువు లు,అధి కారులు ,ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు. వి ద్యార్థుల్లో అటు తల్లిదండ్రులు ఆందోళన పెరగడం సహజం. ఈ పరిస్థితుల్లో ఎలా చదవాలి ? చదివింది ఎలా పేపర్ పై పెట్టాలి? ఉత్తమ మార్కులు ఎలా సాధించాలి. ఈ సమయంలో విద్యార్థుల పై తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వరంగల్ జిల్లా చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు బొజ్జ సురేశ్ సూచించిన ప్రకారం..ఆయన మాట ల్లోనే..విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే హాల్ టికెట్ తో పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షరాస్తారు. ఓఎంఆర్ సీట్లు తమదేనా..?కాదా..?అని సరిచూసుకోవాలి. ప్రశ్న పత్రాన్ని పూర్తిగా చదివి బాగా రాయగలిగిన సమాధానాలు ముందుగా రాయాలి.

**చదవడం కన్నా..మననమే మేలు**

సమయాన్ని ప్రణాళిక ప్రకారం సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. టీవీలు,ఫోన్లకు దూరంగా ఉంచాలి. విద్యార్థులు నిత్యం 6-8 గంటలు నిద్రపోయేలా చూడండి. చదువుకునేందుకు ప్రశాంత వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలి. సహచర పిల్లల చదువుతో పోల్చుతూ. .వీరిని చులకనగా చూడకండి. బాగా సన్నద్ధమవుతున్నావు..మంచిగా రాస్తావని ప్రోత్సహించాలి. ప్రణాళిక ప్రకారం నిద్రపోయేలా చూడటం,లేపడం,సమయానికి ఆహారాన్ని అందించడం వంటివి తల్లిదండ్రులు దగ్గరుండి చూసుకోవాలి. మార్కులు ముఖ్యం కాదని,చదివిన వాటిని జ్ఞాపకం పెట్టుకొని పరీక్షలు బాగా రాయాలని ప్రోత్సహించాలి. పరీక్షల వేళ కొత్త విషయాలు చదివి ఆందోశన చెందకుండా. .చదివిన అంశాలను పునశ్చరణ చేసుకునేలా చూడాలి. విద్యార్థులకు ఇంటి పనులు అప్పగించడం,శుభకార్యాలకు తీసుకెళ్లడం,వారి ముందు ఘర్షణలకు దిగడంలాంటివి చేయొద్దు. ఇంట్లో సమస్యలను వారి ముందు చర్చించొద్దు. పరీక్షలు ముగిసే వరకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి. ఎలాంటి భయాందోళనకు గురికావద్దు. సందేహాలు,అర్థం కాని విషయాలను సబ్జెక్టుల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడంలో విద్యార్థులకు సహకరించాలి. ఏకాగ్రత కోసం వారిని ఉదయం లేదా..సాయంత్రం కొంత సేపు ఆడుకోనివడం, ధ్యానం,యోగా సాధన వంటివి చేసేలా ప్రోత్సహిం చాలి. మాంసాహారం ,వేపుళ్లు,మసాలాలతో కూడిన ఆహారాలు అందించొద్దు. కూరగాయలు, ఆకుకూర లు,పండ్లు,పండ్ల రసాలు అందించాలి. మార్కెట్లోని జంక్ ఫుడ్ బయటి ఆహారాన్ని నియంత్రిం చాలి. వేసవి ఎండలు పెరుగుతున్నందున జాగ్రత్తలు పాటించాలి . విద్యార్థిని,విద్యార్థులకు ఆత్మస్థైర్యం, ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, భయం,ఆందోళన,మానసిక ఒత్తిడి,ఆరోగ్య సమస్యలు ఉంటే చెప్పండి. 7801078784, 8008200870 ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా సమస్యలు,సందేహాలు,సూచన లకు నా దృష్టికి తీసుకురావలని బొజ్జ సురేష్ కోరారు.

# అంబేద్కర్ సంఘం ఇంద్రానగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన సందెల నరేష్



**ఎల్కతుర్తి మార్చి, 20 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మరియు హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్, హాజరై ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా సందెల నరేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు.

ఈ కార్యక్రమాలో ఉపాధ్యక్షులుగా అల్లెపు కుమార్, మరియు గొర్రె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అంబాల చరణ్, సహాయ కార్యదర్శి గా సాతూరి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కర్రె రాజేందర్, కోరే రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నమిండ్ల ప్రవీణ్, బొంకూరి రణధీర్, గద్దల రాజు,సందేల మధు, మిట్టపల్లి పవన్, కడారి సందీప్, గొర్రె కమలాకర్, గొర్రె రజినీకాంత్, గౌరవ సలహాదారులుగా కడారి రాజారామ్, కర్రె ఆయిల్ మల్లు, సభ్యులుగా మిట్టపల్లి దినేష్, మరియు తాడూరి కుమారస్వామి,ను ఎన్నుకోవడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



గూగుల్ మీట్ ద్వారా కేంద్రాల్లో ఏర్పాట్లను చీఫ్ సూపరింటెండెంట్ లతో సమీక్షించిన కలెక్టర్

**వరంగల్ బ్యూరో, మార్చి 20 (ప్రజాజ్యోతి):** పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గూగుల్ మీట్ ద్వారా కేంద్రాల్లో ఏర్పాట్లను చీఫ్ సూపరింటెండెంట్ లతో సమీక్షించిన కలెక్టర్ శుక్రవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ప్రతిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి గూగుల్ మీట్ ద్వారా 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్ లతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 49 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, గుర్తించిన పరీక్షల కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ప్రత్యేక బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యాశాఖ జారీ చేసిన నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ చుట్టుప్రక్కల సిఆర్పి 144 సెక్షన్ అమలు చేయాలని, ఏరా సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకు ండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ అంటూ కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి, విజయలక్ష్మి విద్యాశాఖ అధి కారి జ్ఞానేశ్వర్, చీఫ్ సూపరిన్టెండెంట్లు తదితరులు పాల్గొన్నారు. 40

# సిఎస్ఐ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**గణపురం మార్చి, 20(ప్రజాజ్యోతి):** గణపురం మండలంలోని గాంధీనగర్ సిఎస్ఐ పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్, లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రభాకర్ మారపెల్లి పరీక్ష సామాగ్రి అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అన్నా జాన్, సిబ్బంది శివాజీ, రత్నం బాబు లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ను మొగుళ్ళపల్లి ఎస్.ఐ.బి. అశోక్ అభినందించారు. 35

# గణపురంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సత్తన్న చిత్రపటానికి పాలాభిషేకం



**గణపురం,మార్చి, 20(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలో అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో పాలాభి షేకం చేశారు. భూపాలపల్లి వ్యవసాయ శాఖఉపాధ్యక్షులు రేపాక రాజేందర్ ఈసందర్భంగా మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్లు కల్పించినం దుకుఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు,నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి సహచర మంత్రివర్గానికి ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ గౌడ్. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అరుముల్లా ఎల్ల స్వామి. రైతు విభాగం మండల అధ్యక్షుడు. చింతరెడ్డి సమ్మిరెడ్డి. గ్రామకమిటీ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ. మాజీ కోఆప్షన్ ఎండి చోటేమియా. మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ ,మహిళా కాంగ్రెస్ భూపాలపల్లి బ్లాక్ అధ్యక్షురాలు బల్గురి సరస్వతి. ముప్పిడొజు ఉమా. మాజీ ఉపసర్పంచులు ఉడుత రవీందర్. ములుగురి రాజు. %వా% సెల్ ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్. బీసీ సెల్ ఉపాధ్యక్షులు. గంధం ఓధాకర్. సీతారాంపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పీట్ల రంజిత్. సీనియర్ నాయకులు సుంకరి సుధాకర్ రెడ్డి. దూదపాక దుర్గయ్య.. రేగురి లక్ష్మారెడ్డి. పున్నం. పసునూటి శంకర్. ఎమ్మెజాని. ఎస్. కె కాశిం. తక్కలపల్లి దేవేందర్. తదితరులు పాల్గొన్నారు36

# పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు..

ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్..

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు



**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుమాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26సంవత్సర ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు ఢిల్లీ కీ మూటలు పంపే బడ్జెట్ తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న ప్రతి రంగానికి,ప్రతివర్గానికి వెన్నుపోటు 6 గ్యారంటీల తోపాటు ఎన్నికల హామీలకు మంగళం పాడి అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ ఇది 40% కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్ అన్నారు. ఇచ్చినమాట కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే దృష్టి, ప్రజల కష్టాలు పైన ధ్యాస లేని బడ్జెట్ ప్రజాధనాన్ని పార్టీ పేరుతో పంచిపెట్టే కుట్ర అన్నారు. ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసనమే ఇది ట్రిలియన్ డాలర్ల అప్పు దిశగా ఉన్న బడ్జెట్, ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుంది - ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతుంది. ప్రభుత్వ అందమే సక్కగా లేదు. అందా లపోటీలు పెట్టేందు కుసిద్ధమవు తుంది ఈప్రభుత్వం అన్నారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి అంకెలు ఎక్కడ పోయినై ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుంది. పరిపాలనకు చేతకాని ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 6 గ్యారంటీలు గోవిందా, పాతర వేశారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్లో ప్రస్తావించలేదు. తులంబంగారం దిక్కు లేదు. చేనేతకు మా హయంలో 1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే, ఇవ్వాల చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు. ఆటో కార్మికుల గురించి ప్రస్తావనే లేదు. యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్ లో లేదు. వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్, గౌడన్నలకు ఇస్తామనీ హామీ ఇచ్చారు. అది ప్రస్తావన లేదు . దళిత సోదరులను మోసం చేశారు. నిరుద్యోగులకు ఒక్కహామీ ఇవ్వలేదు. ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వం. నిరుద్యోగ భృతి గురించి ఒక్కమాట లేదు. విద్యా భరోసా గురించి ప్రస్తావనలేదు. గురుకుల పాఠశాలలో పిల్లలచని పోతే పట్టించుకోలేదు. హైదరాబాద్ మహానగరం పెండింగ్నగరంగా మారిపోయింది. తెలంగాణ ఆర్థికవ్యవస్థను పేక మేడలా కుప్పకూల్చారు. ట్రిలియన్ డాలర్లో ఎన్నిసున్నాలు ఉంటాయో తెలియని దరిద్రపు ప్రభుత్వం. కరోనా కంటే డేంజర్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు, ఢిల్లికి మూటలు పంపే బడ్జెట్ అని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేసారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**పర్వతగిరి,మార్చి, 20(ప్రజాజ్యోతి):** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. గురువారం రోజు పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో (ఎమ్మార్సి) కార్యాలయంలో చీఫ్ సూపరిండెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 179 మంది విద్యార్థులు, సా ంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో 157 మం ది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాల సెంటర్ లో చీఫ్ సూపరిండెంట్ గా పాక రమేష్ బా బు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పి. కుమారస్వామి, ఆదర్శ పాఠశాలలో చీఫ్ సూపర్డెంట్ గా ఎస్. హేమమాలిని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఏ. కిషన్ రావు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయ ంలో చీఫ్ సూపరిండెంట్ గా డి రవికుమార్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వి వెంకటనారాయణ విధులు నిర్వహించను న్నారని తెలిపారు. ఉన్న త పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలలో 12 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11 మంది ఉపాధ్యా యులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు. 4

# పశువుల దాహార్తి తీర్చి రైతులను ఆదుకోండి..

-బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి, మార్చి, 20(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ రైతులను ద్దేశించి మాట్లాడుతూ. ఎండ కాలం వచ్చేసింది ఈ వేసవిలో ఉష్ణోగ్రత అధి. కంగా పెరగడం వలన చెట్లు ఎండి పోవడమే కాకుండా ఊరు బయట ఉన్న కుంటలు చె రువులలో ఎంద తాకిడికి నీరు లేకుండా మొత్తం ఎండిపోతుంది తద్వారా రోజు క్రమంగా చెరువులు కుంటలు మరియు చిన్న చిన్న కాలువల్లో ఉండే నీటితో దాహార్తిని తీర్చుకునే మూగ జీవాలు మరియు వాటి మీద ఆధారపడి జీవించే పశువుల ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇటువంటి ఆపదకాలంలో పశువులు మరియు ఇతర మూగ జీవాలను వాటిని కాపాడుకొనే అవసరం మనకు ఎంతైనా ఉంది తద్వారా ప్రకృతిని కూడా కాపాడిన వాళ్ళం అవుతాం ఎండ తీవ్రత అధికంగా అవుతుంది చూస్తే కుంటలు చెరువులు ఎండి పోతున్నాయి వారియొక్కపశువులను దాహం నుంచి ఎలా కాపాడుకోవాలో అర్థంకాక రైతు సోదరులు అంతా అయోమ యంలో ఉన్నారు ప్రభుత్వం వెంటనే ప్రతి ఒక్క గ్రామంలో ఊరి చివరన నీటి తొట్టిలు (హౌసులు) నిర్మించి గ్రామ పంచాయితీ ద్వారా నీటిని నింపి పశువులకు మూగ జీవులను నీరు అందేలా చూడాలి ఈ నీటి తొట్టెల వలన ఆవులు గేదెలేకే కాకుండా గొర్రెలు మేకలకు కూడా అవి నీరు త్రాగే విధంగా తొట్టిలను (హౌసులను) నిర్మాణం చేయాలి ప్రతి గ్రామంలో గొర్రెలు మేకలపై ఆధారపడి జీవించే కుటుంబాలు చాలా ఉన్నాయి కావున వెంటనే తొట్టిలను(హౌసులను) ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. 51

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

-నేటి ఢిల్లీలో జనగామ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కొడకండ్ల / జనగామ, మార్చి, 20(ప్రజాజ్యోతి):** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో నేడు (ఈనెల 21 శుక్రవారం) తలపెట్టిన ఒక్కరోజు దీక్ష విజయవంతం చేయాలని కోరుతూ కొడకండ్ల మండల కేంద్రంలోని పాపన్న చౌరస్తాలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘాల నాయకులు గురువారం పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టడానికి బహుజనులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి వెంకన్న గౌడ్, కొడకండ్ల గౌడ సొసైటీ అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్నె వెంకటేష్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్, గోపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశగాని నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి గౌడ్, పాడిశెట్టి వెంకన్న గౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి యువజన అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి

- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కాళిప్రసాద్



**సంగెం,మార్చి, 20(ప్రజాజ్యోతి):** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ పరకాల నియోజకవర్గ కంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ గురువారం రోజున తన అనుచర బృందం భారీ కన్వాయితో బయలుదేరి శామీర్పేట లోని వారి స్వగృహం నందు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరకాల టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్,నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్,ఆత్మకూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి,దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజకుమార్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,మాజీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి,మహ్మద్ రహమతుల్లా,మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరి రావు,జంగిలి నాగరాజు,సుర చందర్,ముష్కి దేవేందర్,శివప్రసాద్, దండు సురేష్,శివకుమార్,లాధ్య రాజేష్,కుమారస్వామి,సురేష్, పైడి,ఆచారి ,నిఖిల్, రవి,పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి కి చిక్కిన స్టేషన్ ఘనపూర్ సబ్ రిజిస్ట్రార్



**స్టేషన్ ఘనపూర్, మార్చి, 20(ప్రజాజ్యోతి):** స్టేషన్ ఘనపూర్ సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కాడు. స్టేషన్ ఘనపూర్ సబ్ రిజిస్ట్రార్ పర్వతం రామకృష్ణ చిల్పూర్ మండలం వెంకటేశ్వర పల్లె గ్రామానికి చెందిన ఇంటి రిజిస్ట్రేషన్ కు (పార్టీషిషేషన్) సంభందించి 20 వేలు డబ్బులు డిమాండ్ చేసి గత వారం రోజులుగా రిజిస్ట్రేషన్ చేయించుకొనే వారిని డాక్యుమెంట్ రైటర్ ను ఇబ్బందులకు గురి చెయ్యగా వారు విసిగి వేసారి ఏసీబీ వారిని ఆశ్రయించారు. గురువారం బాధితుల నుండి పర్వతం రామకృష్ణ డబ్బులు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు పడ్డాడు.

## గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురంమార్చి, 20(ప్రజాజ్యోతి):** శ్యామ్ నగర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల దాత మాజీ సర్పంచ్ గణపురం మండలం గాంధీనగర్ గ్రామం కీర్తిశేషులు వెంపటి మధుసూదన్ శ్రీమతి వెంపటి ఇందిరా గార్ల జ్ఞాపకార్థం భూమి విరాళంగా ఇచ్చారు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి గౌరవ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం భూమీ దాతాను అభినందించారు.

# ప్రజల బాగుకోసమే ప్రజా ప్రభుత్వం

**ఎస్సీ వర్గీకరణ బిసి రిజర్వేషన్లు చరిత్రాత్మక ముద్ర**

**మాట నిలుపుకున్న ప్రజా ప్రభుత్వం**

**మరో నూతన పథకం రాజీవ్ యువ వికాసం**

**యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు**

**అంబాల స్వామి**



**ఎల్కతుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలోనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తుందన్నారు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి మాట్లాడుతూ విద్య ఉద్యోగం రాజకీయాలలో బీసీలకు 42 శాతము రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగినటువంటి బహిరంగ సభలో ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ బిల్లులు శాసనసభలో చట్టబద్ధంగా ఆమోదం తెలపడం శుభపరిణామం అని పేర్కొన్నారు 30 సంవత్సరాల మాదిగల చిరకాల కోరిక వర్గీకరణ సామాజికంగా జనాభా దామాషా ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసి ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి చెందాలనే ఉద్దేశంతో ఏ బి సి లుగా వర్గీకరించి శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి ఒక్క హామీల నెరవేర్చుకుంటూ వచ్చిందని అన్నారు ఆర్గారంటీలో గృహ జ్యోతి, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం 500కే గ్యాస్ సిలిండర్, ఇంద్రమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీతో పాటు మరో గ్యారెంటీగా రాజీవ్ యువ వికాస పథకాన్ని ఎస్సీ వర్గీకరణ బిసి రిజర్వేషన్లతో పాటుగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగులు సకాలంలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు ప్రజల బాగు కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులకు ప్రజా ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## హరి హర సహకార సేవా సంఘం అధ్యక్షునిగా 'మేరుగు కుమార్'



**దామెర, మార్చి 20 (ప్రజాజ్యోతి):** హరి హర సహకార సేవా సంఘం అధ్యక్షునిగా మేరుగు కుమార్ ఎన్నికయ్యాడు. కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఇందులో భాగంగా గురువారం దామెర శివారులో హరి హర సంక్షేమ సంఘం కార్యవర్గ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు నేరెళ్ల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా దామెర మండల కేంద్రానికి చెందిన మేరుగు కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవాధ్యక్షుడిగా బుద్దె సాంబయ్య, ఉపాధ్యక్షులుగా బిజిలి సంపత్, వీరగోని మల్లేశం, ప్రధాన కార్యదర లుగా బుద్దె చంద్రశేఖర్, కమలాపురం సుధాకర్లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మేరుగు కుమారస్వామి మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నేరెల్ల రాజు(రాజేందర్), బుద్దె శ్రీనివాస్, కర్రె విజయ్, నునావత్ రవికుమార్, బుద్దె వెంకన్న, జంగిలి వేణు, కిన్నెర కోటీ, జన్ను సతీష్, సామల రవి, బందారపు జగన్, గౌని కిషోర్, బి.రాజేషఖన్నా, బెంబిరి పవన్, ఇజ్జగిరి రామకృష్ణ, అమ్మ రవీందర్, నాగరాజు, బొల్లం రవి పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలకు రూ.25 నష్టపరిహారం అందించాలి: ఎర్రబెల్లి



**దేవరుప్పుల మార్చి, 20(ప్రజాజ్యోతి):** ఎండిపోయిన పంట పొలాలకు రూ. 25 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ.. దేవరుప్పులలో బీఆర్ఎస్ నేతలు గురువారం ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ.. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం మద్దతుగా నిలవాలి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదు అని, వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులపై చిత్తశుద్ధి లేని రేవంత్ రెడ్డి పదవిలో ఉండడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ధర్నాలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. నేతలు, రైతులు ప్రభుత్వానికి తగిన గడువు ఇచ్చి, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కామారెడ్డి గూడెంలోని ఎండిపోయిన పొలాలను పరిశీలించారు. అధికారులు పంట నష్టం చూసి ఎంత మేర నష్టం జరిగిందో అంచనా వేయాలని వినతిపత్రం అందించాడు. కేసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులనే ఆన్ చేస్తున్నారు తప్ప ఏ ఒక్క కొత్త పని మొదలుపెట్టలేదని విమర్శించారు. వీరి అసమర్థ పాలన వల్ల 454 మంది రైతులు ఇప్పటికే చనిపోయారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులున్నారు.

## తాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించండి



**భీమదేవరపల్లి మార్చి, 20(ప్రజాజ్యోతి):** మండలంలోని గ్రామాలలోతాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించాలని మంత్రి ఆదేశానుసారం ఎంపీడీవో కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం మండలంలోని గ్రామాలలో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారా? నీటి కొరత, పైపులైన్ లీకేజీ, నీటి సరఫరా అంతరాయం లేదా ఇతర తాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించండి అన్నారు. ఇందుకై ఉచిత టోల్ఫ్రీ నెంబర్: 1800-599-4007 సమాచారం అందించాలని తెలిపారు. సంబంధిత శాఖాధికారులు నమోదు చేసిన నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తారు. మీరు అందించవలసిన సమాచారం:గ్రామం పేరు: మీ గ్రామం పేరు స్పష్టంగా చెప్పండి. సమస్య వివరాలు: నీటి సమస్య స్వరూపం వివరించండి (పరీక్షల కోసం నీరు అవసరం, పైపులైన్ సమస్య, నీటి సరఫరా లేమి వంటివి).

# ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సుజాత విద్యానికేతన్ విద్యార్థులు



**హసన్ పర్తి, మార్చి, 20(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ నీటి దినోత్సవం(వరల్డ్ వాటర్ డే) హిమానీనదాల పరిరక్షణ ను పురస్కరించుకొని నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమమును పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేకపోతే జీవకోటి కి మనుగడలేదు.ప్రతి ప్రాణి జీవించడానికి పరిశు భ్రమైన నీరు అవసరం. ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఐదు లీటర్ల నీరు త్రాగడానికి వ్యక్తిగత అవసరాలకు 50 లీటర్లు ఇంటి అవసరాలకు 200 లీటర్ల నీరు కావాలి. ప్రస్తుతము 25% మందికి పరిశుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగుతున్నది. 2050 సంవత్సరం వరకు 55 శాతం మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నాయి. నిత్యజీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎందుకంటే భూమిపై డెబ్బై శాతం నీరు ఉన్నప్పటికీ దానిలో 20 శాతం మాత్రమే మంచినీరు చెరువులు బావులు నదుల ద్వారా మనకు లభిస్తున్న ది. పెరుగుతున్న జనాభా అవసరాలకు ఈ నీరు సరిపోవడం లేదు. అంతేకాకుండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యము ఉష్ణోగ్రతలు వాతావరణంలో పెరిగి భూమి లోపల నీటిని పీల్చివ ేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయి. ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమయ్యే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది. మనకు పరిశుభ్రమైన నీరు దొరకడం లేదు మనము ఫిల్టర్ చేయబడిన క్యాన్లు బాటిల్ నీటిపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నది. మనందరం ఈ విషయమును తీవ్రంగా తీసుకుని నీటిని చుక్క చుక్కగా పొదుపు చేసి భావితరాలకు అందించవలసిన బాధ్యత ఉంది.

**నీటిని పొదుపు చేయు మార్గాలు :-**

1)నల్లాల నుండి నీరు కారిపోకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి.

2) మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటిలోని చెట్లకు మళ్ళించాలి.

3)వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి. 4) మనము పళ్ళు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి.

5) వాన నీటిని చెరువులలోకి కాలువలలోకి మళ్ళించాలి. 6) మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది. ఈ రకంగా మనం నీటిని సంరక్షించుకోవాలి మన పాఠశాల గత 30 సంవత్సరములుగా పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మార్చి 22ను ప్రపంచ జల సంరక్షణ దినంగా పాటించడం జరుగుతున్నది. ఆ విధంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నాము. అనంతరం ము విద్యార్థుల ఉపాధ్యాయులచే త్రాగునీరు సాగు నీరు జీవనానికి మారుపేరు జల సంరక్షణ ప్రకృతి రక్షణ నీటిని కాపాడుకుందాం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది అనంతరము నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు మరియు ప్రజలకు చైతన్యం కలిగిం చుటకు కరపత్రములు పంపిణీ చేయడం జరిగినది. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ ఈ ప్రవీణ్ అచ్యుత్ రెడ్డి పి వెంకటేశ్వర్లు వై అరుణ సిహెచ్ సంధ్య సిహెచ్ సుచిత్ర జి సంధ్య సరిత లావణ్య రాధాకుమారి భవాని సబిహా మౌనిక దేవిక ప్రవళిక మొదలగు వారు పాల్గొన్నారు.

## జనగామలో ఠాణు నాయక్ 75 వ వర్ధంతి



**జనగామ మార్చి, 20(ప్రజాజ్యోతి):** జనగామలో ఠాణు నాయక్ 75 వ వర్ధంతి కార్యక్రమాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన పోరాటయోధుడు ఠాణు నాయక్ అని కొనియాడారు. గిరిజనుల ఆరాధ్య దైవం అన్నారు. ఠాణు నాయక్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ధర్మాపురం కేంద్రంగా తెలంగాణ సాయుధ రైతంగ పోరాటా అమరుడు ఠాణు నాయక్ స్మారక స్మృతి వనం ఏర్పాటు చేయాలని,ఠాణు నాయక్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పేరును ఠాణు నాయక్ యూనివర్సిటీగా నామకరణం చేయాలని, ట్యాంక్ బండ్ పై ఠాణు నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దరవత్ రమేష్ నాయక్, బానోత్ ప్రశాంత్, బానోత్ సుమన్, మూడ నవీన్, భూక్య చంద్ర శేఖర్, మూడ మల్లేష్, బానోతు రామన్న, భూక్య రాజు, తేజావత్ నరేషపాల్గొన్నారు. 41

## పశు సంపదతో రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ**



**పాలకుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):** పశుసంపదతో రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ తెలిపారు.. గురువారం మండల కేంద్రంలో శ్రీ గౌరీ గోశాల ఆధ్వర్యంలో 62 గోవులను ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. రవీంద్ర శర్మ మాట్లాడుతూ గోశాల ద్వారా ఉచితంగా రైతులను ఆదుకోవడం అభినందనీ యంని గోవులను కాపాడుకొని వాటి రక్షణకు పాటుపడాలని తెలిపారు. ఉచితంగా గోవులను తీసుకువెళ్ళి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉచితంగా గోవులను పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు గోశాల గోవులను విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, ఎస్ఐలు దూలం పవన్ కుమార్, యాకూబ్ హుస్సేన్, బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, బిజెపి జిల్లా నాయకులు దుంపల సంపత్ లతోపాటు రైతులు పాల్గొన్నారు. 42

## గాయపడిన యువజన కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సహాయం అందజేత.



**హసన్ పర్తి, మార్చి, 20 (ప్రజాజ్యోతి):** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డ యువజన కాంగ్రెస్ నాయకుడు అంబాల పూర్ణచందర్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించిన అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఇటీవల పూర్ణచందర్ కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్. పూర్ణచందర్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లారు, ఇచ్చిన మాట ప్రకారం యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రేమిడి నితిన్, మంద రాజు తదితరుల ద్వారా ఐదు వేల రూపాయలు పూర్ణచందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు వైద్య పరంగా పూర్ణ చందర్ కు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. 49

# సృజన టెక్ ఫెస్ట్ ఆధ్వర్యంలో పోటీలు

**-బహుమతి సాధించిన వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థులు**



**భీమదేవరపల్లి, మార్చి, 20(ప్రజాజ్యోతి):** ..రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులలోని సృజనాత్మకతను ఉపయోగించి సమాజానికి ఉపయోగ పడే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక బృహత్తర కార్యక్రమము సృజన టెక్ ఫెస్ట్ ను తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ ప్రతి సంవత్సరం, కళాశాల, జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ విభాగాలలో పోటీలను నిర్వహిస్తుంది. ఇట్టి పోటీలలో భాగంగా ఈ నెల 18 వ తేదీన గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఈస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్ నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ పాలిటెక్నిక్ కంప్యూటర్ విద్యార్థులు పాల్గొని ప్రథమ బహుమతిని పొందారు. పాలిటెక్నిక్, వరంగల్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిప్లొమా విద్యార్థులు, జిఐఓఈ సికింద్రాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌లో "స్మార్ట్ ప్రెగ్నెన్సీ హెల్త్ మానిటరింగ్ సిస్టం విత్ ఏఐ" అనే ఆధునిక ప్రాజెక్ట్‌తో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని సమగ్రంగా పర్యవేక్షించేందుకు రూపొందించబడింది. ప్రత్యేక సెన్సార్ల సహాయంతో బ్లడ్ ప్రెజర్, బ్లడ్ షుగర్, హార్ట్ రేట్ వంటి ముఖ్యమైన ఆరోగ్య సూచికలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అలర్ట్స్ పంపుతుంది. ఇది వైద్య నిపుణులకు త్వరిత స్పందన, ప్రాథమిక చికిత్స రిస్క్ మేనేజ్మెంట్‌లో సహాయపడుతుంది. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో జి. విశాల్, ఏ. రేవంత్, టి. శ్రీచరణ్, బి. రఘు వీర్ ప్రసాద్, ఎమ్.డి. షాహ్బాజ్, జి. వర్షిత్ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుత ప్రతిభను గుర్తిస్తూ, ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ విద్యార్థులు అభినందించారు. ఈ ప్రాజెక్ట్ మార్గదర్శకులుగా, గైడ్ అనంతోజు స్రవంతి, మెంటార్ శాంతరాజు, అలాగే కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగ ఇన్‌చార్జ్ ఎస్. రవీందర్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, సృజనాత్మక ఆలోచనలు, బోధకుల మార్గదర్శకత్వం ఈ విజయాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు ఇది ప్రేరణగా నిలవాలన్న నమ్మకం వ్యక్తం చేశారు. 47

## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని గూడూరు, జానకిపురం, లక్ష్మీ నారాయణ పురం,గ్రామలలోని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం పెద్ద యాకయ్య, ఇల్లందుల ఉప్పలయ్య, పూజారి జంపయ్య, మొగ్గిళ్ళ కొమురయ్య, బొడిగె నరసయ్య కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మీరు అధైర్య పడొద్దు అండగా నేను ఉంటానని కార్యకర్తలను కాపాడుకుంటానని తెలిపినారు. వారితో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ యువజన నాయకులు ఉన్నారు. 43

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్**



**వెంకటాపురం,మార్చి, 20(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం పదవ తరగతి పరీక్షల కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మార్చి 21నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జీవివి సత్యనారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను గురువారం తహసిల్దార్ లక్ష్మీరాజయ్య పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు వసతులు సక్రమంగా ఉన్నట్లు సంతృప్తి చెందారని అన్నారు. మండలంలోని జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాలలో 135 మంది విద్యార్థులు,ఏజిహెచ్ఎస్ చిరుతపల్లి పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బెంచీలు,తాగునీటి సదుపాయం,ఆరోగ్య సంరక్షణ కొరకు ఏఎన్ఎంలను ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలు సజావుగా జరగడానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాల సీస్ గా ఎస్ ఆనందరావు,డివోగా కే రవీందర్,చిరుతపల్లి పాఠశాలకు సీస్ గా ఎం సోమ్లా,డిఓగా ఎల్ వేణుగోపాల్ ల నియామకం జరిగిందని తెలిపారు.

## ఎదురెదురుగా బైక్ లు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు



**భీమదేవరపల్లి మార్చి, 20(ప్రజాజ్యోతి):**
ఎదురెదురుగా బైకులు ఢీకొని ఇద్దరు యువకులు గాయపడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారంమండలంలోని ముల్కనూర్ పెట్రోల్ పంప్ సమీపంలో రెండు ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు .మండలంలోని మంగళపల్లికి చెందిన యువకుడు పార్నందుల ఆంజనేయులును ముల్కనూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. మరొక తీవ్ర గాయాలైన యువకుడు పరకాలకు చెందిన శనగరపు అనిల్ ను అంబులెన్స్ 108 లో ఎంజీఎంకు తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. 61

## పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి, మార్చి, 20(ప్రజాజ్యోతి):**
రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరీక్షలలో ఒత్తిడి,ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. జీవితంలో ఉన్నత చదువులకు,ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు పదో తరగతి పరీక్షలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలన్నారు. తల్లిదండ్రుల కష్టాలను,ఉపాధ్యాయుల శ్రమను, భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నదమయ్యారో అదేవిధంగా ఎలాంటి ఆందోళన,ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" చెప్పారు.

## గోదావరి జలాలను కొత్తగూడ, గంగారం ప్రాంతాలకు సాగు,తాగునీరు అందించాలి



**కొత్తగూడ మార్చి, 20(ప్రజాజ్యోతి):**
. కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గౌరవ మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈరోజు కొత్తగూడ మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీమతి శ్రీ " సీతక్క గారికి గోదావరి జలాలను కొత్తగూడ,గంగారం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించి కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పంటలు, ఇండ్లు, అడవులు అగ్నికి ఆహుతి అవుతూ అనేక నష్టాలని ఇప్పటికే చవిచూసిన ఘటనలు ఉన్నాయి, ఆ క్రమంలో నర్సంపేట నుండి గాని మహబూబాబాద్ నుండి గాని ఫైర్ ఇంజన్ వచ్చేసరికి పాక్షికంగా ధ్వంసం అయినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని గౌరవ మంత్రివర్యులు వెంటనే కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికై ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ యొక్క సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న, మద్దెల వెంకటేష్, విజయ, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ '163 బిఎన్ఎస్ఎస్' అమలు

**-దామెర ఎస్సై కొంక అశోక్**




**దామెర, మార్చి, 20(ప్రజాజ్యోతి):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దామెర పోలీస్ స్టేషన్ పరిధి లోని పరీక్ష కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రం వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని దామెర ఎస్సై కొంక అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సూచనలు:**
- పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. - ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.
- పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. - పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. - వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. - పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. - ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. - నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కొంక అశోక్ తెలిపారు. 59

## ఆదివాసి రాష్ట్ర మహాసభలను విజయ వంతంచేయండి

**- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు**



**కొత్తగూడ మార్చి, 20(ప్రజాజ్యోతి):**
ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో ఆదివాసీల ఆశా జ్యోతి గోండ్ బొబ్బిలి యుద్ధ క్షేత్రమైన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరీ మండలం జోడెన్ ఘాట్ లో నిర్వహించడం జరగతుందని ఈ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం మహబూబాబాద్ జిల్లా నుంచి 50మంది జిల్లా,మండల,నాయకత్వం తో పాటు ముఖ్య నాయకులు తర్లి వెళ్లడం కోసం సన్నాహాలు చేస్తున్నామని ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రం లోని, గ్రామ పంచాయితీ ఆవర్ణం లో అల్లెం జంపయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని, ఆదివాసీలు ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని ఏజెన్సీ,మైదాన ప్రాంతంలో ఉండబడిన ఆదివాసులు విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబాటుకు గురైనరాని ప్రభుత్వం,ఆదివాసులకు సంక్షేమ పథకాలు అందించడం లో విఫలమైందని ప్రభుత్వ అధికారులు ఆదివాసీల సంక్షేమం కోసం ఎలాంటి ప్రణాళిక లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం విడ్డురంగా ఉందని,అదేవిధంగా షెడ్యూల్ ఏరియా చట్టాలను వలస వాద గిర్జనేతరులు ఉల్లంగణకు పాల్పడుతుంటే అధికారులు ఆదివాసీల చట్టాలను ఇంప్లిమెంట్ చేసి వలస వాదుల అరాచకాలను ఆపడం లేదని ఆదివాసీల భారత రాజ్యాంగం లో ని హక్కులను,చట్టాలను అమలు చేసే దిశగా పోరాటాలు చేయడం కోసం రాష్ట్ర మహా సభలలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ను రూపొందిచుకొని ఆదివాసీలను క్షేత్ర స్థాయి లో పోరాటానికి సన్నద్ధం చేయడం జరుగుతుందని ఈ రాష్ట్ర మహా సభలకు ముఖ్యమైన కార్యకర్తలు నాయకులను మాత్రమే తర్లించడం జరుగుతుందని పిలుపునిచ్చారు సమావేశం లో సిద్దబోయిన లక్ష్మి నారాయణ, సిడం రమేష్,అల్లెం సతీష్,పాపయ్య,విష్ణు ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**-ఎంఈఓ రమాదేవి**



**పరకాల ,మార్చి, 20(ప్రజాజ్యోతి):** నేటి నుండి ఏప్రిల్ 4 వరకు పగడ్బందీగా పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ రమాదేవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ),సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మల్లక్కపేట, సాంఘిక గురుకుల సంక్షేమ పాఠశాల (ఆత్మకూర్ )పరకాల మూడు పరీక్ష సెంటర్లుగా ఏర్పాటు చేసి ఒక్కొక్క సెంటర్లో 220 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసే విధంగా మొత్తం 660 మంది తో పదో తరగతి వార్షిక పరీక్షలు వ్రాసే విధంగా పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఉదయం 9:30 నుండి 12:30 గంటల వం-కు పరీక్షలు నిర్వహిస్తామని, అరగంట ముందుగా పరీక్ష సెంటర్లకు సంబంధిత పాఠశాలల యాజమాన్యం విద్యార్థులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను ముందస్తుగానే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ పహారా ,సీసీ కెమెరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 62

## వైభవంగా మహంకాళి బోనాల జాతర



**వరంగల్ సిటీ,మార్చి, 20 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో మహంకాళీ అమ్మవారి కళ్యాణ మహోత్సవాలు గురువారం ముగిసాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఆలయ పూజారి పరాశరభటం శ్రీనివాసాచార్యుల చేతుల మీదుగా అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒగ్గు కళాకారులు ఆలయంలో నాగవెల్లి పట్నం వేసి అమ్మవారి జీవిత చరిత్రను తెలిపారు. ఉత్సవాల లోని చివరి ఘట్టంలో భక్తులు పూనకాలతో ఊగిపోయారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ అమ్మవారి నామస్మరణలతో, జయజయ ధ్వనులతో మార్మోగింది. పాకనాటి వంశీయులు మరియు పోతు, అడుప, తోట, చింతపట్ల వంశీయులతో పాటు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా మిల్స్ కాలనీ పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, స్థానికులు పెరుమాండ్ల రమేష్, పాకాల చక్రదర్, టీఎన్జీఓస్ నగర అధ్యక్షులు శెంకేసి రాజేష్, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు రావుల నరేష్, వలుపదాసు కృష్ణ, మండల నరసింహరాములు, పోతు రమేష్, బూర సంతోష్, అంకాల జనార్ధన్, మోడెం ప్రవీణ్, మండల సురేష్, బజ్జూరి రవి, తివారి మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ పాకనాటి చక్రపాణి, లింగమూర్తి, అడుప వేణు, డాక్టర్ పోతు దర్శనం, పాకనాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరిని సన్మానించిన బొచ్చు కోమల జెమిని

**పరకాల మార్చి, 20(ప్రజాజ్యోతి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్వగృహం నందు ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల జెమినీ పాల్గొని ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని దేశానికే దిక్సూచి అని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తున్నదని ప్రజల వద్ద పాలన సాగుతున్నదని తెలియజేశారు.



## రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి..

**-తెలంగాణ రైతు రక్షణ సమితి**

**హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్..**

**ఎల్కతుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హి ంగే భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.బి.ఐ మాస్టర్ డైరెక్షన్స్ ప్రకారం ప్రైవేటు అప్పులపాలైన రైతులకు అదనంగా ప్రైవేటు అప్పులు తీర్చుకోవడానికి రుణాలు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాకాల శ్రీహరి రావు హైకోర్టులో వేసిన పిల్ కు అనుకూలంగా గౌరవ హైకోర్టు రైతుల పక్షాన తీర్పు చెప్పడం జరిగింది. డబ్ల్యూ పి (పిల్) నెంబర్ 269/2018, తేదీ 19/9/2018 నాడు గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను బ్యాంకర్స్ నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈ విషయమై హైకోర్టు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఈ రుణాల విషయమై బ్యాంకర్స్ తో, అగ్రికల్చర్ అధికారులతో, రైతులతో సమీక్షించాలని తెలియపరిచారు. ఈ విషయమై న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి హనుమకొండ జిల్లా కోర్టు కాంప్లెక్స్ సమావేశం మందిరంలో తేదీ 21/03/2025 , శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు మీటింగు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకు మేనేజర్స్,వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు మరియు రైతులు జడ్జి ఆదేశాల ప్రకారం హాజరుకావడం జరుగుతుంది. ఇట్టి సమావేశంలో రైతులు అధికంగా సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు హింగే భాస్కర్ ఈ సందర్భంగా రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.



## బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాల పైన అవగాహనా సదస్సు

**-షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**



**ఎల్కతుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రం లోని ఎల్కతుర్తి మండలంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ కి మరియు ఎంపీపీ ఎస్ జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్స్ నందు షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బాల ల హక్కులు, బాల్య వివాహ చట్టాలు పైన అవగా హనా కార్యక్రమం చేపట్టంజరిగింది. ఈ అవగాహ నా సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) హనంకొండ షేర్ ఎన్జీవో సిఎస్ఎం బీ.జగన్ మాట్లాడుతూ. బాలలు ఎదురుకుంటున్న సమస్య లు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను తెల్పి,పిల్లలు ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొనే విధంగా వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అని, బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు. అంగన్వాడీ టీచర్ విజయ మేడం మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మవద్దు అనగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలిపారు. షేర్ ఎన్జీవో ప్రతినిది జగన్, అంగన్వాడీ టీచర్ విజయ, వివో సి ఎ కవిత, ఎంపీపీ ఎస్ ఇంచార్జి మేడం జాబిన్, జడ్.పి. హెచ్.ఎస్ టీచర్స్, ఎస్ హెచ్ జి సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందజేత




**హసన్ పర్తి,మార్చి, 20(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి గాను పదవి విరమణ పొందిన ఉద్యోగి తోట వెంకటయ్య ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయు రాలు విజయలక్ష్మి కి అందజేశారు. ఈ మేరకు వెంకటయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో నే పదవ తరగతి చదువుకున్న తాను, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సహాయాన్ని అందించానని పేర్కొన్నారు. తమ బ్యాచ్ చెందిన ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాలలో రాణించి పదవి విరమణ పొందారని అన్నారు. భవిష్యత్తులో కూడా తన తోటి మిత్రులతో కలిసి పేద వర్గాల పిల్లలకు, పాఠశాల అభివృద్ధి పనులకు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో అన్ని నైపుణ్యాలను సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకొవాలని కోరారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య మిత్రులు ఆమంచ సాంబయ్య, కొమ్మాలు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**మంగపేట మార్చి, 20(ప్రజాజ్యోతి):**
మండలంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ ప్రధాన పరీక్షలు గురువారం జరిగిన కామర్స్, కెమిస్ట్రీ పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 93 మంది విద్యార్థులకు గాను 87 మంది పరీక్షలు హాజరయ్యారని అరుగురు గైర్హాజరైనట్లు కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి యాస రేణుకాదేవి తెలిపారు.

# వాల్మీడి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

## -కళ్యాణమహోత్సవ ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష

## - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి, 20(ప్రజాజ్యోతి):**
మండలంలోని వాల్మీడి గ్రామంలో శ్రీరామన వమి సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం కల్యాణ మహోత్సవానికి అధికారుల తో గురువారం ఎం ఎల్ ఏ యశస్విని రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో ఆలయ అధికారులు, రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు తోఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణం ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడు తుందని భక్తులుఅధిక సంఖ్య లో పాల్గొంటారని. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయం పరిసరాలను శుభ్రంగాతో తాగునీరు, పారిశుద్ధ్యం, శిబిరాలు, వాలింటర్లను అందుబాటులో ఉంచలని తెలిపారు. పోలీస్ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, ఆలయ ప్రాంగణాన్ని అందంగా విద్యుద్దీపాలతో అలంకరం చాలని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకుకృషిచేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, అర్చకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# కేటీపీపీ లో మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం




**గణపురం మార్చి, 20(ప్రజాజ్యోతి):**
గణపురం మండలంలోని చెల్పూర్ కేటీపీపీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కెటిపిపి మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల డివిజనల్ ఇంజనీర్ నందిపాటి భాస్కర్, సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. అంజయ్య , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెనుకుంట్ల కిషన్, , జెరిపోతుల నర్సయ్య, మారెపల్లి రాజు, కెమిస్ట్ నాగయ్య, ఓఎం , ఆర్టిజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, కొడెపాక రత్నాకర్, మోరె రవి, జెల్ల నాగేందర్, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, దామోదర్, తిరుపతి, శంకర్, ప్రశాంత్, సంపత్ భద్రయ్య, రమేష్,రాజేందర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.33

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ విద్యాధికారులు పోలీసులు



**ఎల్కతుర్తి మార్చి, 20 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తేదీ 21-03-2025 శుక్రవారం నుండి పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ప్రారంభమగుచున్నవి, అందుకుగాను ఎల్కతుర్తి మండల పరిధిలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగినది. అందులో ఒకటి తెలంగాణ మోడల్ స్కూల్(టీజీ ఎంఎస్ )ఎల్కతుర్తి యందు 171 మంది విద్యార్థిని,



విద్యార్థులు మరియు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల (టీజీ డబ్ల్యూ ఆర్ ఎస్ జి ) ఎల్కతుర్తి యందు 180 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 351 మంది విద్యార్థినీ,విద్యార్థులకు గాను 123 మంది బాలురు మరియు 228 మంది బాలికలు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు అనగా గురువారం రోజున మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఎంఈఓ చదువుల సత్యనారాయణ మరియు స్థానిక ఎస్సై ప్రవీణ్ సందర్శించి, పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు వంటివి పరిశీలించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు చూసుకోవాలి అని మరియు ప్రశాంతమైన వాతావరణంలో పిల్లలు పరీక్షలు పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చే సుకోవాలని సంబంధిత సూ పరెంటెంట్ మరియు డిపార్టుమెంటు ఆఫీసర్లకు సూచనలు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఎంఈఓ చదువుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## -రైతు నిమ్మని శేఖర్ రావుకు ఘనంగా సన్మానం



**వర్ధన్నపేట మార్చి 20 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంట గ్రామ శివారు లో నూతన మామిడిపండ్ల మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. తొలుత అధికారులు మంత్రి సురేఖ ని ఎమ్మెల్యే నాగరాజు ను ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేసి మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి సురేఖ ఎమ్మెల్యే నాగరాజు. తదనంతరం రైతుల దగ్గరి నుంచి తీసుకొని వచ్చిన మామిడి పండ్లను వ్యాపారస్తుల కొనుగోలును ప్రారంభించారు. మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద రైతు నిమ్మనీ శేఖర్ రావు ని శాలువాతో సత్కరించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు . ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... పండ్ల మార్కెట్ వచ్చే వారి కోసం నా సీడీఎఫ్ నిధుల నుంచి మర్రుదొడ్లకు 10 లక్షల మంజూరు చేస్తానన్నారు. పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం డిపిఆర్ తయారు చేయించి మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, పండ్ల మార్కెట్ అధ్యక్షుడు వెల్డి సాంబయ్య స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# మండలంలో ఘనంగా బీసీల సంబరాలు



**వాజేడు, మార్చి 20, ప్రజాజ్యోతి:**
భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల జనగణన చేసి 56 శాతం ఉన్న బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపచేసినందుకు వాజేడు మండలంలోనే అత్యధిక బీసీ జనాభా ఉన్న ధర్మవరం గ్రామంలో బీసీలందరూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లె దేనార్జన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేసి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నూగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూనెం రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వర రావు, సేవాదళ్ ఉపాధ్యక్షుడు ధనిశెట్టి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి మురహరి, కట్ల నరసింహారావు, నల్లగాసి రమేష్, బొల్లె దేవేంద్రమూర్తి, బంధం కృష్ణ, బొల్లె భాస్కర్, మిర్యాల రమణయ్య, తోట సత్యం, పాల్గొన్నారు.

# దుగ్యాల వసంత రావు దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



**పర్వతగిరి, మార్చి, 20(ప్రజాజ్యోతి):**
మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల వసంత రావు దశదిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం రోజు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లుడు జూలపెల్లి వెంగళ రావు, కూతురు శోభ రాణి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గొడుగు బిక్షపతి, కల్లెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదురకోల రమేష్, అన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, నాయకులు చింతపట్ల మల్లికార్జున్, కంటెం సుధాకర్, వడ్లకొండ రమేష్, నీలం శ్రీనివాస్, మేడగని యాకయ్య, రాణా ప్రతాప్, ఆకారపు రాములు, మంజుల రమేష్, చిరుత వీరయ్య, పాల్గొన్నారు.